quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

శుక్రవారం 16 ఆగస్టు 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

EDITOR : GILLALA BUCHI REDDY. 8125972476 | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 321





# నైపుణ్య భారత్

తయారీ రంగంలో గ్లోబల్ హబ్‌గా మారాలి

ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి భారత్ ఎదగాలి

ప్రపంచం ఎదుగుదలలో భారత్‌ది ప్రత్యేక పాత్ర

వికసిత్ భారత్ 2047 నినాదం..

140 కోట్ల మంది ప్రజల కల

వోకల్ ఫర్ లోకల్ అనేది ప్రభుత్వ వ్యూహం

దేశాభివృద్ధికి నూతన ఆర్థిక విధానాలు అమలు

అన్నిరంగాల్లో ఆధునిక సాంకేతికతకు పెద్దపీట

నూతన నేర చట్టాలతో న్యాయానికే ప్రాధాన్యత

మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు

ఎర్రకోట వేదికగా దేశ ప్రజలకు ప్రధాని మోడీ సందేశం

వరుసగా 11వ సారి జాతీయ పతాకావిష్కరణ

**న్యూఢిల్లీ, ఆగస్ట్15 :** భారత్‌ను ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా మార్చాలని, తయారీ రంగంలో గ్లోబల్ హబ్‌గా భారత్‌ను మార్చాలన్నదే లక్ష్యమని ప్రధాని మోడీ అన్నారు. 2047 నాటికి వికసిత భారత్ మనందరి లక్ష్యమని తెలిపారు. ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి భారత దేశం ఎదగాలని, దేశాభివృద్ధికి పాలనా సంస్కరణలు అవసరమని, అలాగే న్యాయ వ్యవస్థలో సంస్కరణలు అవసరమని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. అంతరిక్షంలో భారత్ స్పేస్ స్టేషన్ త్వరలో సాకారం కావాలన్నారు. మనం అనుకుంటే 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని, 'వికసిత్ భారత్ 2047' నినాదం.. 140 కోట్ల మంది ప్రజల కలల తీర్మానమని అన్నారు. దళితులు, పీడితులు, ఆదివాసీలు గౌరవంగా బతకాలని, వోకల్ ఫర్ లోకల్ అనేది ప్రభుత్వ వ్యూహమని, వోకల్ ఫర్ లోకల్

మిగతా 2లో..



# తెలంగాణకు స్వేచ్ఛ

ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాం

ఆరు గ్యారెంటీలను అమలు చేసి చూపాం

రుణమాఫీతో రైతన్నల్లో ఆనందం కల్పించాం

త్వరలోనే రైతు భరోసా కూడా చేపడతాం

సన్న ధాన్యానికి 5వందల బోనస్ ప్రకటించాం

అప్పలకుప్పగా చేసిన రాష్ట్రాన్ని సరిదిద్దుతున్నాం

నెహ్రూ నుంచి రాజీవ్ వరకు అందరూ దేశాం కోసం కృషి

గోల్కొండ కోట వేదికగా సిఎం రేవంత్ స్వాతంత్ర్య సందేశం

**హైదరాబాద్, ఆగస్ట్15 (క్విక్ టుడే న్యూస్):** తెలంగాణలో గత పదేళ్లలో కోల్పోయిన స్వేచ్ఛను పునరుద్ధరించడంతో పాటు.. ఇచ్చిన హామీలను అమలు చేస్తూ చిత్తశుద్ధితో పాలన సాగిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆరుగ్యారెంటీల్లో భాగంగా రైతులకు రుణమాఫీ చేశామని, అలాగే రైతుభరోసా కూడా త్వరలోనే అందచేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలను

మిగతా 2లో..

## సీతారామ ప్రాజెక్టుపై
# బోగస్ మాటలు

బాగోతం బయటపడుతుందనే డీపీఆర్ ఇవ్వలేదు

ఖమ్మం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే సీతారామ ప్రాజెక్ట్

పదేళ్లు అధికారంలో ఉన్నా కెసిఆర్ ఖమ్మంను పట్టించుకోలేదు

సీతారామ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవంతో సిఎం రేవంత్ రెడ్డి



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్15 (క్విక్ టుడే న్యూస్):** సీతారామ ప్రాజెక్ట్‌పై మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు బోగస్ మాటలు చెబుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆక్షేపించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

మిగతా 2లో..

## రుణమాఫీ పేరుతో రైతును
# మభ్యపెడుతున్నారు

మాఫీ జరగనందువల్లనే రాహుల్ రాష్ట్రానికి రాలేదు

అప్పుడు కరెంట్ పోతే వార్త.. ఇప్పుడు కరెంట్ ఉంటే వార్త

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




**హైదరాబాద్, ఆగస్ట్15 (క్విక్ టుడే న్యూస్):** కాంగ్రెస్ సర్కార్ రూ.2 లక్షల రైతు రుణమాఫీ పేరుతో రైతులను మభ్యపెడుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీరామారావు ఆరోపించారు. రుణమాఫీ సంపూర్ణంగా చేయనందుకే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాష్ట్రానికి రాలేదని విమర్శించారు. గురువారం ఆయన తెలంగాణ భవన్‌లో జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు నుంచి ఎప్పుడైనా తీర్పు రావొచ్చని తెలిపారు. మైసూర్ బజ్జీలో

మిగతా 2లో..

# మాట నిలబెట్టుకున్నాం

## మూడో విడతలో 14.4 లక్షల మంది రైతులకు రుణమాఫీ

హరీష్ రావు.. రాజీనామా చేసి నీ ధైర్యం చూపాలి

లేదా అమరవీరుల స్థూపం వద్ద ముక్కు నేలకు రాయాలి

ఖమ్మం వైరా సభలో సీఎం రేవంత్ రెడ్డి సవాల్

ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండడం మా నైజం



**ఖమ్మం, ఆగస్ట్15 (క్విక్ టుడే న్యూస్):** రుణమాఫీ చేయలేరని.. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తే సిద్దిపేట ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేసిన హరీశ్‌రావు వెంటనే రాజీనామా చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. రుణమాఫీ అమలు చేశాం.. హరీశ్‌రావు రాజీనామా చేయాలి లేదంటే తెలంగాణ రైతాంగానికి క్షమాపణ చెప్పాలి. లేదా అమర వీరుల స్తూపం వద్ద ముక్కు నేలకు రాయాలి. తాను విసిరిన సవాల్‌ను వెనక్కి తీసుకుంటున్నట్టు హరీశ్‌రావు చెప్పాలఅని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. మూడో విడత రైతు రుణమాఫీ సందర్భంగా.. 'సాగుకు జీవం.. రైతుకు ఊతం' పేరుతో ఖమ్మం జిల్లా వైరాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశామని.. చీము, నెత్తురు ఉంటే హరీష్ రాజీనామా ఖమ్మం జిల్లా వైరా బహిరంగసభలో ఛాలెంజ్ చేశారు. రాజీనామా చేస్తే సరే.. లేకుంటే ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమండ్ చేశారు. అంతేకాదు.. ' హరీష్‌రావు రాజీనామా చెయ్యి.. మళ్లీ ఎలా గెలుస్తావో చూస్తా. సిద్దిపేటలో హరీష్‌ను ఓడించే బాధ్యత నాది. బీఆర్ఎస్ పార్టీ బతుకు బస్టాండ్ అయ్యింది. బీఆర్ఎస్‌ను బంగాళాఖాతంలో కలుపుతాం' అని ఈ సభావేదికగా

మిగతా 2లో..

# స్కిల్స్ యూనివర్సిటీ చైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా


ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం



**హైదరాబాద్, ఆగస్ట్15 (క్విక్ టుడే న్యూస్):** తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్‌పర్సన్‌గా ప్రముఖ పారిశ్రామిక వేత్త, మహీంద్రా గ్రూపు సంస్థల చైర్మన్ ఆనంద్ మహీంద్రా నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆటోమొబైల్, ఏయిరోస్పేస్, డిఫెన్స్, ఎనర్జీ, ఐటీ వంటి

మిగతా 2లో..

## జమ్ముకాశ్మీర్
# డీజీపీగా నళిన్ ప్రభాత్



**న్యూఢిల్లీ, ఆగస్ట్15 :** జమ్ముకశ్మీర్ శాంతి భద్రతలకు సంబంధించి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. జమ్ముకశ్మీర్‌లో ఈ మధ్య కాలంలో ఉగ్రదాడులు అధికమయ్యాయి. ఈ నేపథ్యంలో ఉగ్రమూకల దాడులను అరికట్టేందుకు కేంద్ర హోంశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. సీనియర్ ఐపీఎస్ అధికారి అయిన నళిన్ ప్రభాత్‌ను జమ్మూ కశ్మీర్ స్పెషల్ డీజీగా నియమించింది. సెప్టెంబర్ 30వ తేదీ ప్రస్తుతం డీజీగా ఉన్న ఆర్ఆర్ స్వైన్ పదవీ విరమణ చేయనున్నారు. ఆయన రిటైర్‌మెంట్ తర్వాత నళిన్ ప్రభాత్ బాధ్యతలు స్వీకరిస్తారు. ఈ మేరకు

మిగతా 2లో..

# సీఎం స్థాయికి తగ్గట్లుగా రేవంత్ ప్రవర్తించడం లేదు

విమర్శలను తిప్పికొట్టిన ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్, ఆగస్ట్15 (క్విక్ టుడే న్యూస్):** సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి స్థాయికి తగ్గట్టు ప్రవర్తించడం లేదని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్‌రెడ్డి తనపై చేసిన విమర్శలను హరీశ్‌రావు ఎక్స్ వేదికగా తిప్పికొట్టారు. దేవుళ్లపై ఒట్టు పెట్టుకొని మాట మీద నిలబడక పోగా.. నిస్సిగ్గుగా భారాస, నాపై విమర్శలు చేస్తున్నారు. సోనియాగాంధీ

మిగతా 2లో..

## హైదరాబాద్‌లో
# దంచికొట్టిన వాన

రోడ్లన్నీ జలమయంతో వాహనాదరుల ఇబ్బందులు

మరో రెండు రోజులు వర్షాలు తప్పవన్న వాతావరణశాఖ



**హైదరాబాద్, ఆగస్ట్15 (క్విక్ టుడే న్యూస్):** నగర వ్యాప్తంగా గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. రహదారిపై వర్షం నీరు చేరడంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. సెలవురోజు కావడంతో సాయంత్రం ఇంటి నుంచి బయటికొచ్చిన నగరవాసులు తడిసి ముద్దయ్యారు. మరికాసేపట్లో హైదరాబాద్ లో మరింత భారీ వర్షం

మిగతా 2లో..

quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY. 8125972476 | అమరావతి | సంపుటి : 1 సంచిక : 321 | శుక్రవారం 16 ఆగస్టు 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## జమ్ముకాశ్మీర్ డీజీపీగా నళిన్ ప్రభాత్



**న్యూఢిల్లీ, ఆగస్ట్15 :** జమ్మూకశ్మీర్ శాంతి భద్రతలకు సంబంధించి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. జమ్ముకశ్మీర్‌లో ఈ మధ్య కాలంలో ఉగ్రదాడులు అధికమయ్యాయి. ఈ నేపథ్యంలో ఉగ్రమూకల దాడులను అరికట్టేందుకు కేంద్ర హోంశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. సీనియర్ ఐపీఎస్ అధికారి అయిన నళిన్ ప్రభాత్‌ను జమ్మూ కశ్మీర్ స్పెషల్ డీజీగా నియమించింది. సెప్టెంబర్ 30వ తేదీ ప్రస్తుతం డీజీగా ఉన్న ఆర్ఆర్ స్వైన్ పదవీ విరమణ చేయనున్నారు. ఆయన రిటైర్‌మెంట్ తర్వాత నళిన్ ప్రభాత్ బాధ్యతలు స్వీకరిస్తారు. ఈ మేరకు

మిగతా 2లో..



# నైపుణ్య భారత్

- తయారీ రంగంలో గ్లోబల్ హబ్‌గా మారాలి
- ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి భారత్ ఎదగాలి
- ప్రపంచం ఎదుగుదలలో భారత్‌ది ప్రత్యేక పాత్ర
- వికసిత్ భారత్ 2047 నినాదం..
- 140 కోట్ల మంది ప్రజల కల
- వోకల్ ఫర్ లోకల్ అనేది ప్రభుత్వ వ్యూహం
- దేశాభివృద్ధికి నూతన ఆర్థిక విధానాలు అమలు
- అన్నిరంగాల్లో ఆధునిక సాంకేతికతకు పెద్దపీట
- నూతన నేర చట్టాలతో న్యాయానికే ప్రాధాన్యత
- మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు
- ఎర్రకోట వేదికగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ సందేశం
- వరుసగా 11వ సారి జాతీయ పతాకావిష్కరణ

**న్యూఢిల్లీ, ఆగస్ట్15 :** భారత్‌ను ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా మార్చాలని, తయారీ రంగంలో గ్లోబల్ హబ్‌గా భారత్‌ను మార్చాలన్నదే లక్ష్యమని ప్రధాని మోడీ అన్నారు. 2047 నాటికి వికసిత భారత్ మనందరి లక్ష్యమని తెలిపారు. ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి భారత దేశం ఎదగాలని, దేశాభివృద్ధికి పాలనా సంస్కరణలు అవసరమని, అలాగే న్యాయ వ్యవస్థలో సంస్కరణలు అవసరమని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. అంతరిక్షంలో భారత్ స్పేస్ స్టేషన్ త్వరలో సాకారం కావాలన్నారు. మనం అనుకుంటే 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని, 'వికసిత్ భారత్ 2047' నినాదం.. 140 కోట్ల మంది ప్రజల కలల తీర్మానమని అన్నారు. దళితులు, పీడితులు, ఆదివాసీలు గౌరవంగా బతకాలని, వోకల్ ఫర్ లోకల్ అనేది ప్రభుత్వ వ్యూహమని, వోకల్ ఫర్ లోకల్

మిగతా 2లో..

### విజయవాడలో గవర్నర్

## తేనీటి విందు

### హాజరైన సీఎం, డిప్యూటీ సీఎం



**విజయవాడ, ఆగస్ట్15 (క్విక్ టుడే న్యూస్):** పంద్రాగస్టు సందర్భంగా విజయవాడలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఇచ్చిన తేనీటి విందుకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పీసీసీ అధ్యక్షురాలు షర్మిల, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులను లోకేశ్.. గవర్నర్‌కు పరిచయం చేయగా ఆయన కొద్దిసేపు వారితో ముచ్చటించారు.

## తిరుమల శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు



7

### ప్రజా సంపద

## దుర్వినయోగాన్ని సహించం

- గతంలో కర్ణాటకకు అక్రమంగా ఎర్రచందనం
- కాకినాడలో జాతీయ జెండా ఆవిష్కరించిన పవన్ కళ్యాణ్



**కాకినాడ, ఆగస్ట్15 (క్విక్ టుడే న్యూస్):** ప్రజా సంపద దుర్వినియోగం చేసిన వారిలో ఎవరినీ వదిలిపెట్టమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. రాష్ట్రంలో ఎర్రచందనాన్ని కొట్ట ఇకర్నాటకలో అమ్ముకున్నారని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాకినాడ పోలీసు పరేడ్ మైదానంలో జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం ఆయన మాట్లాడారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయన్నారు. ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందని పేర్కొన్నారు. శేషాచలం అడవుల్లో కొట్టేసిన ఎర్రచందనం కర్ణాటకలో అమ్ముకున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధికి షణ్ముఖ వ్యూహంతో ముందుకెళ్తున్నామని చెప్పారు. మధ్యాహ్న భోజనానికి డొక్కా సీతమ్మ పేరు.. పేదల ఆకలి తీర్చడానికి ఏర్పాటు చేసే క్యాంటీన్లకు ఎన్టీఆర్ పేరు పెట్టామని పవన్ కల్యాణ్ వివరించారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో పవన్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవవందాన్ని స్వీకరించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు గత వైసీపీ ప్రభుత్వంలో పూర్తిగా క్షీణించాయన్నారు. శాంతి భద్రతలు లేకపోతే రాష్ట్రంలో పెట్టుబడి పెట్టడానికి ఎవరూ ముందుకు రారన్నారు. అందుకే శాంతి భద్రతలను సమర్థవంతంగా నిర్వహించడాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్రంలో ఆడపిల్లలు, సగటు ప్రజల జోలికి ఎవరు వచ్చినా ఊరుకునేది లేదన్నారు. ఇదే విషయం కలెక్టర్, ఎస్పీల సదస్సులోనూ స్పష్టం చేశామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా చిన్నాభిన్నం అయిపోయిందని విమర్శించారు. జల జీవన్ మిషన్ ప్రాజెక్టులకు పైపులు వేసి మంచి నీటి వసతి ఏర్పాటు చేయలేదన్నారు. ఃూష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత దారుణంగా ఉంటే గత ప్రభు త్వం ఋషికొండ ప్యాలెస్ లాంటి విలాస భవనాలను నిర్మించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ఒక్క ఛాన్స్ పేరుతో

# రాష్ట్రం విధ్వంసం

- ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు
- నియంత పోకడలు.. పరదా పాలనతో రావణకాష్టం
- ప్రభుత్వ భూములు, ఆస్తులు దోచుకున్నారు
- ఇసుక అక్రమాలపై సీఐడీతో విచారణ జరిపిస్తాం
- రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది
- సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం
- నదుల అనుసంధానంతో నీటి సమస్యను తీరుస్తాం
- స్వాతంత్ర్య వేడుకల్లో సిఎం చంద్రబాబు



**విజయవాడ, ఆగస్ట్15 (క్విక్ టుడే న్యూస్):** : రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని ఎప్పుడూ నమ్ముతామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సాగునీటి రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. నాడు ఐదేళ్లలో సాగునీటి రంగంపై రూ.68 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. పోలవరం ప్రాజెక్ట్‌కు అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని, యజ్ఞం మాదిరిగా పోలవరం ప్రాజెక్ట్ పనులు పరుగులు పెట్టించామన్నారు.

78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో విధ్వంసం సృష్టించిందని, బాధితులనే నిందితులను చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. నియంత పోకడలు, పరదాల పాలనతో రాష్ట్రాన్ని రావణకాష్టం చేశారన్నారు. ప్రభుత్వ భూములు, ఆస్తులు దోచుకున్నారని, గత ప్రభుత్వంలో ఇసుక అక్రమాలపై సీఐడీతో విచారణ జరిపిస్తామన్నారు. కొత్తగా 100 ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటుకు కృషి చేస్తామని చెప్పారు. అన్నదాత పథకం కింద ఏడాదికి రూ.20 వేలు

మిగతా 2లో..

# పేదవాడి ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

### గుడివాడలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన చంద్రబాబు



**గుడివాడ, ఆగస్ట్15 (క్విక్ టుడే న్యూస్):** ఐదేళ్ళ వైసీపీ పాలనలో సామాన్యుడు ఎన్నో కష్టాలు పడ్డాడని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. పేదవాడి ఆకలి తీర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద ప్రజలకు కడుపు నిండా అన్నం పెడితే ఎంతో మానసిక ఆనందం కలుగుతుందన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభించిన అన్న క్యాంటీన్లను వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూసివేసిందన్నారు. గుడివాడకు టీడీపీ ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందన్నారు. జగన్ దుర్మార్గపు ఆలోచనలు, అసమర్థత కారణంగా అన్న క్యాంటీన్లను రాష్ట్రంలో పున:ప్రారంభించాల్సి వచ్చిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను ఏర్పాటుచేసి పేద ప్రజల ఆకలి కష్టాలను తీర్చే ఉద్దేశంతో తమ ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. గుడివాడలో అన్నక్యాంటీన్లను ప్రారంభించిన తర్వాత జరిగిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ.. గుడివాడలో మూడు

మిగతా 2లో..

### ఎస్ఎస్ఎల్వీ -డీ 3 రాకెట్ ప్రయోగానికి కౌంట్‌డౌన్




**నెల్లూరు, ఆగస్ట్15 (క్విక్ టుడే న్యూస్):** నెల్లూరు జిల్లా శ్రీహరికోట నుంచి ఎస్-ఎస్ఎల్వీ -డీ 3 రాకెట్ ప్రయోగానికి కౌంట్‌డౌన్ మొదలయ్యింది. శుక్రవారం షార్‌లోని మొదటి లాంచ్ ప్యాడ్ నుంచి ఉదయం ఉదయం 9.17 గంటలకు నింగిలోకి లాంచ్ చేస్తున్నట్టు ఇస్రో చైర్మన్ సోమనాథ్ తెలిపారు. ఈ ప్రయోగం ద్వారా నింగిలోకి పంపనున్న ఈఓఎస్ -08 శాటిలైట్ ఉపగ్రహం భూ పరిశీలన చేస్తుందని వివరించారు. ఇందు కోసం ఎస్-ఎస్ఎల్వీ -డీ 3 ప్రయోగ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరం

మిగతా 2లో..

# నైపుణ్య భారత్



నినాదం ఆర్థిక వ్యవస్థలో మార్పు తెచ్చిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 78వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట లో స్వాతంత్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రకోటపై జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.. భారీ సంస్కరణలు తెచ్చేందుకు ప్రభుత్వం సంకల్పం తీసుకుందని, దేశాభివృద్ధికి నూతన ఆర్థిక విధానాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఉపాధి కల్పనలో గణనీయమైన ప్రగతి సాధించామని, యువతకు నూతన ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అన్నిరంగాల్లో ఆధునిక సాంకేతికతకు పెద్దపీట వేస్తామని, భారత్ త్వరలోనే ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భావిస్తుందన్నారు. స్వయం సహాయక రంగాలకు ఇప్పటి వరకు రూ.9 లక్షల కోట్ల రుణాలు ఇచ్చామని, కోటి మంది మహిళలను లక్షాధికారులుగా మారుస్తామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. వికసిత్ భారత్ థీమ్ తో హర్ ఘర్ తిరంగా పేరుతో ఘనంగా స్వాతంత్య వేడుకలు జరుగుతున్నాయని అన్నారు. దేశం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుందామని, దేశం కోసం జీవితాలనే పణంగా పెట్టిన మహనీయులు ఎందరో ఉన్నారని, భారత ప్రస్థానం ప్రపంచానికే స్ఫూర్తిదాయకమని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ప్రాణాలర్పించిన మహనీయులకు దేశం రుణపడి ఉందని, శతాబ్దాల తరబడి దేశం
బానిసత్వంలో మగ్గిందని, స్వాతంత్ర్యం కోసం ఆనాడు 40 కోట్ల మంది ప్రజలు పోరాడారని, ఇప్పుడు మన దేశ జనాభా 140 కోట్లకు చేరిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

140 కోట్ల మంది ప్రజల కలలను సాకారం చేయాలని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని అన్నారు. కొన్నేళ్లుగా విపత్తులు దేశాన్ని ఇబ్బందిపెట్టాయని.. ఈ సందర్భంగా విపత్తు బాధిత కుటుంబాలకు మోదీ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సర్జికల్ స్ట్రైక్స్‌ను దేశ ప్రజలు సగర్వంగా స్మరించుకుంటున్నారని, అభివృద్ధి బ్లూ ప్రింట్‌గా సంస్కరణలు తీసుకొస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. 'నేషన్ ఫస్ట్.. రాష్ట్ర హిత్ సుప్రీం' సంకల్పంతో ముందుకెళ్తున్నామని, బ్యాంకింగ్ రంగంలో ఎన్నో సంస్కరణలు అమలుచేశామని చెప్పారు. భారత్ బ్యాంకింగ్ వ్యవస్థ ప్రపంచంలోనే బలమైందని అన్నారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా 15 కోట్ల మందికి లబ్ధి చేకూరుతుందని, భారత్‌లో చిరు ధాన్యాలు ప్రపంచంలో అందరికీ చేరాలని మోదీ ఆకాంక్షించారు.
అంతరిక్ష రంగంలో భారత్ బలమైన శక్తిగా ఎదిగిందని, వందల కొద్దీ స్టార్టప్‌లు వచ్చాయని, ప్రైవేట్ ఉపగ్రహాలు, రాకెట్లు ప్రయోగిస్తున్నారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మరో 10 కోట్ల మంది మహిళలు.. కొత్తగా స్వయం సహాయక సంఘాల్లో చేరారన్నారు. మౌలిక సదుపాయాల్లో పెను మార్పులు తీసుకొచ్చామని, దేశ హితమే ప్రథమ ప్రాధాన్యమని ఆయన అన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలని, మన కలలు సాకారమయ్యే రోజు ఎంతో దూరంలో లేదన్నారు. నూతన నేర చట్టాల్లో శిక్షల కంటే న్యాయానికే ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వ ప్రమేయం అతితక్కువగా ఉండేలా పౌర సేవలు ఉంటాయని, ఎగుమతుల్లో పురోగతితో ప్రపంచ ప్రగతిలో భారత్ పాత్ర పెరిగిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. జీవన సౌలభ్యమే లక్ష్యంగా ప్రభుత్వ సేవలు అందాలని, ఒకప్పుడు సెల్‌ఫోన్లు దిగుమతి చేసుకునే వాళ్లమని, ఇప్పుడు భారత్‌లోనే తయారు చేసుకుంటున్నామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. వైద్య విద్య కోసం లక్షలు ఖర్చుచేసి విదేశాలకు వెళ్తున్నారని, విద్య కోసం విదేశాలకు వెళ్లే దుస్థితిని తప్పిస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఐదేళ్లలో 75వేల మెడికల్ సీట్లు రాబోతున్నాయని తెలిపారు. చంద్రయాన్ ప్రయోగం యువతలో శాస్త్రీయ ఆసక్తిని పెంచిందని, ప్రపంచానికి సేంద్రీయ ఆహారం అందించే స్థాయికి మన రైతులు చేరాలని ప్రధాని ఆకాంక్షించారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మోదీ స్పష్టం చేశారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే.. భయపడే పరిస్థితి తీసుకొస్తామన్నారు. ఇండియా 5ఉతోనే ఆగదని.. 6ఉపైనా అధ్యయనం కొనసాగుతోందని తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా భారత్‌ను తయారుచేస్తామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

## ఒక్క ఛాన్స్ పేరుతో
# రాష్ట్రం విధ్వంసం

అందజేస్తామన్నారు. తమ అనుభవం, ప్రజల సహకారంతో కొద్దికాలంలోనే నిలదొక్కుకున్నామన్నారు. దేశంలో ఎవరూ ఊహించని విధంగా సంస్కరణలతో 13.5 శాతం వృద్ధి రేటు రాష్ట్రం సాధించిందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ప్రథమంగా నిలిచిందని, రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులకు ఏపీ ఒప్పందాలు చేసుకుని దేశం దృష్టిని ఆకర్షించామన్నారు. సంక్షోభాలను అవకాశాలుగా మలచుకున్నామని, దేశం గర్వించే రాజధానికి శంకుస్థాపన చేసుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.ప్రజల సహకారంతో 34 వేల ఎకరాల భూసేకరణ చేశామని, 2014-19 నాటి పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానాన్ని అమలు చేయడానికి నిర్ణయించామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వమే నేరుగా కాలేజీల ఖాతాల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ జమచేస్తుందన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఫీజుల సమస్యలు ఉండవని అన్నారు. బోధనపై దృష్టిపెట్టడం కోసం టీచర్లపై.. అనవసర యాప్‌ల భారం తొలగించామని చెప్పారు. తమ ప్రభుత్వంలో రాజకీయ కక్ష సాధింపులకు తావులేదని, తప్పు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమని ఆయన స్పష్టం చేశారు. అవినీతికి పాల్పడి. ప్రజల ఆస్తులను దోచుకున్న వారి నుంచి.. ఆ ఆస్తులు చట్టపరంగా తిరిగి రాబట్టి ప్రజలకు అందేలా చేస్తామన్నారు. గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ బిల్లుల బకాయిలు దశల వారీగా చెల్లింపులు చేస్తామన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను అవినీతికి కేంద్రంగా మార్చుకున్న గత ప్రభుత్వం.. రేషన్ వ్యవస్థను సర్వనాశనం చేసిందని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశంలోని తెలుగువారంతా ఒకే రాష్ట్రంగా కలిసుండాలన్నారు.



## రుణమాఫీ పేరుతో రైతును మభ్యపెడుతున్నారు

మైసూర్ ఉండదనేది ఎంత వాస్తవమో, జాబ్ క్యాలెండర్లో జాబ్స్ ఉండయనేది అంతే నిజమని సెటైర్లు వేశారు. ఆగస్టు 15లోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ అబద్ధం చెప్పారని మండిపడ్డారు. స్టేషన్ ఘనపూర్‌కి త్వరలోనే ఉప ఎన్నిక వస్తుందని.. అక్కడి నుంచి బీఆర్ఎస్ నేత రాజయ్య గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కడియం కావ్య, శ్రీహరిని ప్రజలు త్వరలోనే నిలదీస్తారని హెచ్చరించారు. 'ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకటరావుపై హైకోర్టుకు వెళ్లాం. మిగతా వారిపై కూడా సుప్రీంకోర్టుకు వెళతాం. అసెంబ్లీ ఎన్నికల్లో 14 స్థానాల్లో స్వల్ప తేడాతో ఓడిపోయాం. నేతలు, కార్యకర్తలు బాధపడాల్సిన పనిలేదు, భయపడాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ అడ్డగోలు హామీలను ప్రజలు నమ్మి మోసపోయారు. సీఎం రేవంత్ రెడ్డి 8 నెలల పాలనలో రాష్ట్రంలో కరెంట్ మాయమైంది. కేసీఆర్ పాలనలో కరెంట్ పోతే వార్త, రేవంత్ పాలనలో కరెంట్ ఉంటే వార్త. ఊసరవెల్లులు పాలన చేస్తే తొండలు, బల్లుల వల్ల కూడా కరెంట్ పోతుంది. నోటిఫికేషన్ ఇవ్వకుండానే 30వేల ఉద్యోగాలు ఎలా ఇచ్చారు. కాంగ్రెస్ నిజస్వరూపం తెలంగాణ యువతకు ఇప్పుడిప్పుడే అర్థం అవుతోంది. జాబ్ క్యాలెండర్ పేరుతో జాబ్‌లెస్ క్యాలెండర్ విడుదల చేశారు. రేవంత్ ప్రభుత్వం రైతుబంధు ఎగ్గొట్టి రుణమాఫీ అని బిల్డప్ ఇస్తోంది. ఆగస్టు 15 వచ్చినా రెండు లక్షల రుణమాఫీ కాలేదు. అందుకే రాహుల్ గాంధీ రమ్మన్నా రావడం లేదు. రేవంత్ రెడ్డి తులం బంగారం కాదు తులం ఇనుము కూడా ఇవ్వరు. ఆసరా రూ.4 వేలు పెంచుతాం అని మాట తప్పారు. బీఆర్ఎస్‌ది కుటుంబ పాలన అని విమర్శలు చేశారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా రేవంత్ రేవంత్ సోదరులే కనిపిస్తున్నారు. ఇది కుటుంబ పాలన కాదా? కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు నెరవేర్చాలి. లేదంటే ప్రజల్లోనే వారి వైఫల్యాలను ఎండగడతాం. రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డి కంపెనీకి రూ. వెయ్యి కోట్ల టెండర్ ఇచ్చారు. రాష్ట్రం దివాళా తీసిందని రేవంత్ మాట్లాడుతున్నారు. ఇలా అబద్ధాలు చెబితే ఎవరైనా నమ్ముతారా? 2019లోనే మా సర్కార్‌తో కాగ్నిజెంట్ ఒప్పందం చేసుకుంది. కాగ్నిజెంట్‌ను కాంగ్రెస్ తీసుకొచ్చినట్లుగా కవరింగ్ ఇస్తున్నారు. మాయ మాటలు, స్టంట్లతో ప్రభుత్వం ఎక్కువ రోజులు నడపలేరు' అని కేటీఆర్ పేర్కొన్నారు. '2014లో కాంగ్రెస్ సర్కార్ మాకు రాష్ట్రాన్ని అప్పజెప్పిన నాటికి తెలంగాణ రూ.300 కోట్ల రెవెన్యూ మిగులు రాష్ట్రం. 2023లో మేము తిరిగి రాష్ట్రాన్ని అప్పగించే నాటికి రూ.5 వేల 900 కోట్ల రెవెన్యూ మిగులు ఉంది. అప్పులు చేస్తే రెవెన్యూ మిగులు రాష్ట్రంగా ఎలా ఉంటుంది. బీజేపీతో చీకటి ఒప్పందం చేసుకోవడానికి మాకేం ఖర్మ. మాకు ఒప్పందం ఉంటే మా ఇంటి ఆడ బిడ్డ ఇన్ని రోజులు జైలులో ఉంటుందా. ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ వీపు చింతపండు అవుతుంది. త్వరలోనే అన్ని నియోజక వర్గాల్లో శిక్షణ తరగతులు పెడతాం. కేసీఆర్ పూర్తి చేసిన సీతారామ ప్రాజెక్ట్‌ను రేవంత్ తానే పూర్తి చేసినట్లు చెబుతున్నారు. ఈ స్టంట్లతో ప్రజలను మోసం చేయలేరు' అని కేటీఆర్ అన్నారు.

## జమ్ముకాశ్మీర్ డీజీపీగా నళిన్ ప్రభాత్

కేంద్ర హోం శాఖ ఆదేశాలు జారీచేసింది. ఆర్ఆర్ స్వైన్ రిటైర్మెంట్ తర్వాత జమ్ముకశ్మీర్ డీజీపీగా నళిన్ ప్రభాత్ బాధ్యతలు స్వీకరిస్తారని కేంద్ర హోంశాఖ స్పష్టం చేసింది. తక్షణమే ఆయనను జమ్ముకశ్మీర్ పంపాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఏపీ క్యాడర్‌కు చెందిన 1992 ఐపీఎస్ అధికారి అయిన 55 ఏళ్ల నళిన్ ప్రభాత్.. ఆంధ్రప్రదేశ్‌లోని యాంటీ నక్సల్స్ ఫోర్స్ గ్రేహౌండ్స్‌ను నడిపించారు. అలాగే కశ్మీర్‌లో సీఆర్పీఎఫ్ ఆపరేషన్లను నిర్వహించిన అనుభవం ఆయన సొంతం. నళిన్ ప్రభాత్‌కు మూడు పోలీస్ గ్యాలెంట్రీ మెడల్స్ ఉన్నాయి. ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల్లో నళిన్ ప్రభాత్‌కు అద్భుతమైన ట్రాక్ రికార్డు ఉంది. సీఆర్పీఎఫ్‌లో పనిచేస్తున్న సమయంలో ఆయన కశ్మీర్లో ఇన్‌స్పెక్టర్ జనరల్, అడిషనల్ డైరెక్టర్ జరనల్ ఆఫ్ ఆపరేషన్స్‌గా పనిచేశారు. అయితే నేషనల్ సెక్యూరిటీ గార్డ్ డీజీగా ఉన్న ఆయన పదవీకాలాన్ని కేంద్రం ఇటీవల తగ్గించింది. ఎన్ఎస్‌జీ చీఫ్‌గా నళిన్ ప్రభాత్ పదవీకాలాన్ని తగ్గిస్తూ కేంద్ర హోం శాఖ ప్రతిపాదనలకు కేబినెట్ అపాయింట్‌మెంట్ కమిటీ కూడా ఆమోదం తెలిపింది. అలాగే ఆంధ్రప్రదేశ్ నుంచి అరుణాచల్ ప్రదేశ్, గోవా, మిజోరాం, కేంద్రపాలిత ప్రాంతాల కేడర్‌కు మూడేళ్ల పాటు లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకూ పంపుతూ నిర్ణయం తీసుకుంది. 10 ÷ఖణ నుంచి 63 కిలోలకు తగ్గించారు.. యువకుడిని ప్రత్యేక వాహనంలో తీసుకెళ్లి సర్జరీ మరోవైపు జమ్ముకశ్మీర్‌లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో ఆ ప్రాంతంపై పట్టు ఉన్న నళిన్ ప్రభాత్ సేవలు అవసరమని కేంద్రం భావించింది. సీఆర్పీఎఫ్‌లో ఉన్నప్పుడు కశ్మీర్‌లో పనిచేసిన అనుభవం ఉండటంతో ఆయనను జమ్ముకశ్మీర్ స్పెషల్ డీజీగా నియమించింది. మావోయిస్టులు, తీవ్రవాద వ్యతిరేక ఆపరేషన్లలో అనుభవం ఉన్న వ్యక్తి కావటంతో కశ్మీర్‌లో ఉగ్రవాదులను కట్టడి చేసేందుకు, సరిహద్దుల నుంచి జరిగే చొరబాట్లను నియంత్రించేందుకు వీలు కలుగుతుందని కేంద్ర హోంశాఖ భావిస్తోంది.

## స్కిల్స్ యూనివర్సిటీ చైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా

ప్రముఖ రంగాల్లో మహీంద్రా గ్రూపు సంస్థలకు ఆయన చైర్మన్‌గా ఉన్నారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో స్కిల్స్ ఇండియా యూనివర్సిటీని ఏర్పాటు చేస్తూ ఇటీవలే అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందింది. దీని ఏర్పాటు కోసం ఆగస్టు ఒకటో తేదీన రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేట బేగరికంచెలో సీఎం రేవంత్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. అలాగే ముఖ్యమంత్రి ఇటీవలి కాలంలోనే ఆనంద్ మహీంద్రాతో సమావేశమై స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు, లక్ష్యాలను వివరించి దానికి ఛైర్ పర్సన్ గా కొనసాగాలను కోరారు. ఈ విషయాన్ని విదేశీ పర్యటనలో న్యూయార్క్ లోని ఎన్నారైలతో భేటీలో భాగంగా.. కొత్త స్కిల్ యూనివర్సిటీ ఛైర్మన్ గా ఉండటానికి ఆనంద్ మహీంద్ర సానుకూలంగా స్పందించారని, కొద్ది రోజుల్లో ఆయన స్కిల్స్ యూనివర్సిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ఛైర్ పర్సన్ గా ఆయన పేరును ఖరారు చేస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ఏడాది పాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొంది.

## సీఎం స్థాయికి తగ్గట్లుగా రేవంత్ ప్రవర్తించడం లేదు

పుట్టిన రోజు కానుగా డిసెంబరు 9 నాటికి రూ.40వేల కోట్ల రైతు రుణాలు మాఫీ చేస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి చెప్పారు. అది నెరవేర్చలేక పార్లమెంట్ ఎన్నికలకు ముందు మరో నాటకానికి తెరలేపారు. సోనియా మీద ఒట్టు పెట్టినా, దేవుళ్ల మీద ఒట్టు పెట్టినా అబద్ధమే అతని లక్షణం. మేము మొదటి దఫాలో రూ.లక్ష రుణమాఫీ చేస్తేనే 35లక్షల మంది రైతులకు రూ.17వేల కోట్లు అయ్యింది. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా రూ.2లక్షల రుణమాఫీ చేస్తే 22 లక్షల మంది రైతులే ఉంటారా? రూ.17,869 కోట్లు మాత్రమే అవుతాయా? ఈ ఒక్క విషయంతోనే మీ రుణమాఫీ పచ్చి అబద్ధం అని తేలిపోయింది. మీరు దగా చేశారన్నది స్పష్టంగా తేలిపోయిన తర్వాత రాజీనామా ఎవరు చేయాలి?. రేవంత్‌రెడ్డి ఏ దేవుళ్ల మీద ఒట్టుపెట్టి మాట తప్పారో ఆ దేవుళ్లందరి వద్దకు స్వయంగా నేనే వెళ్తా. ఆయన చేసిన తప్పు తెలంగాణ ప్రజలకు ముప్పుగా మారొద్దని ప్రార్థిస్తా' అని హరీశ్‌రావు తెలిపారు.

## హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన

కురిసే అవకాశముందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, అమీర్‌పేట్, ఎస్ఆర్‌నగర్, మధురానగర్, సనత్‌నగర్, ఈఎస్ఐ, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్‌రోడ్, చిక్కడపల్లి, బాగ్‌లింగంపల్లి, గాంధీ నగర్, కవాడీగూడ, దోమలగూడ, జగద్గిరిగుట్ట, షాపూర్, జీడిమెట్ల, బాలానగర్, సుచిత్ర, గుండ్ల పోచంపల్లి, సూరారం, బహదూర్‌పల్లి, కూకట్‌పల్లి, ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్, నిజాంపేట్, బాచుపల్లి, ప్రగతినగర్, కేపీహెచ్‌బీ కాలనీ, ఖైరతాబాద్, లక్డీకాపూల్, హిమాయత్‌నగర్, నారాయణగూడ, బషీర్‌బాగ్, అబిడ్స్, నాంపల్లి, కోఠి, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, ఆల్వాల్, ప్యాట్నీ, ప్యారడైజ్, బేగంపేట్, చిలకలగూడ, మారేడ్‌పల్లి, మేడ్చల్, కండ్లకోయ, కృష్ణాపూర్, దుండిగల్, గండిమైసమ్మ, మలక్ పేట్, చంపాపేట్, సైదాబాద్, చైతన్యపురి, సంతోష్ నగర్, కొత్తపేట, సరూర్ నగర్, ఎల్బీనగర్, వనస్థలిపురం తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో పలు చోట్ల ట్రాఫిక్ స్తంభించింది. తెలంగాణలో మరికొన్ని రోజులు మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది.

## మాట నిలబెట్టుకున్నాం

రేవంత్ మరో ఛాలెంజ్ చేశారు. తెలంగాణలో మూడో విడత రుణమాఫీ నిధులు విడుదల అయ్యాయి. రైతు డిక్లరేషన్‌లో చెప్పిన విధంగా రుణమాఫీ చేసినట్లు రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోపే రూ.2లక్షల రుణమాఫీ చేస్తున్నామని గర్వంగా చెబుతున్నానన్నారు. మూడో విడతలో రూ.2 లక్షల వరకు రైతు రుణాలు మాఫీ చేస్తున్నట్లు ప్రకటించారు. కాగా.. ఈ మూడో విడతలో 14.4 లక్షల మంది రైతులకు రుణమాఫీ కానుంది. శుక్రవారం నాడు రైతుల ఖాతాల్లో రుణమాఫీ నగదు జమ కానుంది. ఇప్పటికే 2 విడతల్లో రూ.లక్షన్నర వరకు రుణాలు మాఫీ కాగా.. 2 విడతల్లో రూ.12 వేల కోట్లు రుణమాఫీ చేసింది రేవంత్ సర్కార్. ఖమ్మం గడ్డ కాంగ్రెస్ అడ్డా అని ధీమాగా చెప్పారు సీఎం. దేశానికి స్వాతంత్య్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. రైతులకు రుణమాఫీ చేస్తామని రాహుల్ మాట ఇచ్చారని.. రైతుల ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వేస్తున్నామని సభావేదికగా రేవంత్ ప్రకటించారు. బ్యాంకుల నుంచి రైతులకు విముక్తి కలిగించాం. రైతులు స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేలా చేశాం. ఎంతమంది అడ్డుపడినా రుణమాఫీ అమలు చేశాం. లోక్‌సభ ఎన్నికల తర్వాత కూడా బీఆర్ఎస్ బుద్ధి మారలేదు. ప్రజలే తప్పు చేశారన్నట్లుగా కేటీఆర్ మాట్లాడుతున్నాడు' అని రేవంత్ కన్నెర్రజేశారు. వరంగల్ వేదికగా తెలంగాణ రైతులకు రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు రూ.31వేల కోట్లతో రుణమాఫీ చేశాం. లక్షన్నర నుంచి రెండు లక్షల వరకు రైతురుణాలను మాఫీ చేసింది తెలంగాణ ప్రభుత్వం. ఇప్పటికే లక్షన్నర లోపు రుణాలు మాఫీ చేసిన ప్రభుత్వం ఇవాళ రెండు లక్షల వరకు మాఫీ చేసింది. రైతుల ఖతాల్లో 18 వేల కోట్లు డబ్బులు జమ చేసింది. ఖమ్మం జిల్లా వైరాలో బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బటన్ నొక్కి నిధులను విడుదల చేశారు..

## సీతారామ ప్రాజెక్టుపై బోగస్ మాటలు

పూసుగూడెంలోని సీతారామ ప్రాజెక్టుని మంత్రుల సమక్షంలో ఆయన ప్రారంభించి జాతికి అంకితం చేశారు.అనంతరం సీతారామ ప్రాజెక్టు పైలాన్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. తొలి పంప్‌హౌస్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ములకలపల్లి మండలం కమలాపురంలో మూడో పంప్ హౌస్‌ను మంత్రి భట్టి విక్రమార్క స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. పదేళ్లు అధికారంలో ఉండి కేసీఆర్, హరీశ్‌రావు సీతారామ ప్రాజెక్టు డీపీఆరే ఇవ్వలేదని.. కమిషన్ల బాగోతం బయటపడుతుందనే అలా చేయలేదని రేవంత్ ఆరోపించారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడే ఖమ్మం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే సీతారామ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని సీఎం అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు నిధుల కోసం ఒత్తిడి చేస్తే నేను మిగతా జిల్లాల గురించి కూడా ఆలోచిస్తున్నా. ఎన్ని ఒత్తిళ్లు ఉన్నా నిధుల కేటాయింపులో ఖమ్మం జిల్లాకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నాం. కేసీఆర్ పది సంవత్సరాలు అధికారంలో ఉండి రూ.లక్షా 80 వేల కోట్లు ఖర్చు పెట్టి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు నీళ్ళు ఇవ్వలేదు. కేసీఆర్, హరీష్ బోగస్ మాటలు చెబుతారు గనుక ఆ పార్టీ నేతలు నీళ్ళ కోసం ఆందోళన చేయలేదు. నాగార్జున సాగర్ నీళ్ళు రాకపోయినా గోదావరి జలాలతో సాగర్ ఆయకట్టు కోసం వైరా లింక్ కెనాల్ చేపట్టాం. లింక్ కెనాల్ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వెంటపడి చేపించామని అన్నారు. మంత్రి తుమ్మలపై నమ్మకంతో నష్ట పరిహారం ఇవ్వక పోయినా లింక్ కెనాల్‌కు రైతులు భూములు ఇచ్చారు. హరీష్ రావు దూలంలాగా పెరిగారు కానీ బుద్ధి పెరగలేదు. రీ డిజైన్ పేరుతో ప్రాజెక్ట్ అంచనాలు పెంచారు. కమిషన్ల కోసం పంప్ మోటార్లు పెట్టారు. నాలుగేళ్లుగా పంప్ హౌస్ కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదు. ఆరు నెలలు రేయింబవళ్లు కష్టపడి పంప్ హౌస్‌లో నీరు పారేలా చేశాం. కృష్ణా జలాలు రాక పోయినా ఖమ్మం జిల్లాకు గోదావరి నీళ్ళు అందే అవకాశం ఉంది. పొరుగున ఉన్న నల్గొండ జిల్లాతో నీటి పంచాయితీ లేకుండా గోదావరి నీళ్లతో ఖమ్మం జిల్లాలో ఆయకట్టుకు నీరు అందిస్తాం. హరీశ్ అభినందించక పోయినా ఫర్వాలేదు కానీ అవమానించేలా మాట్లాడొద్దు. రానున్న రోజుల్లో 80 శాతం పూర్తయిన ప్రాజెక్టులను మొదటి దశ ప్రాధాన్యంగా పూర్తి చేస్తాం' అని రేవంత్ తెలిపారు.

## తెలంగాణకు స్వేచ్ఛ

అమలు చేయడం కాంగ్రెస్ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. తెలంగాణ సాధించుకొని దశాబ్ద కాలమైనా రాష్ట్ర గీతం లేని పరిస్థితి మొన్నటి వరకు ఉందని సీఎం రేవంత్ అన్నారు. ప్రముఖ ప్రజాకవి అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ...' గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించి ఆ లోటును భర్తీ చేశామని, తద్వారా సాంస్కృతిక పునరుజ్జీవనానికి నాంది పలికామని వ్యాఖ్యానించారు. నేటి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు ఎందరో మహనీయుల త్యాగ ఫలం అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. గోల్కొండ కోటలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రేవంత్ పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలను సీఎం తిలకించారు. అంతకుముందు పరేగడ్ గ్రౌండ్‌లో అమరులకు నివాళి అర్పించారు. మా సిద్ధాంతం గాంధీ సిద్ధాంతం. మా వాదం గాంధేయవాదం. తెలంగాణ రాష్ట్ర పేరును సూచించే సంక్షిప్త అక్షరాల విషయంలో టిఎస్ స్థానంలోటిజిని ప్రభుత్వం పునరుద్ధరించింది. ఇది ప్రజల ఆకాంక్ష. మా ప్రభుత్వం అధికారం చేపట్టేనాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా విధ్వంసమై ఉంది. గత పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అప్పు దాదాపు 10 రెట్లు పెరిగింది. రాష్ట్ర ఆవిర్భావ సమయంలో రూ.75,577 కోట్లుగా ఉన్న అప్పు, గత ఏడాది డిసెంబరు నాటికి దాదాపు రూ.7 లక్షల కోట్లకు చేరింది. దీనిపై శ్వేతపత్రం కూడా విడుదల చేశాం. దయనీయ స్థితిలో ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచేందుకు ఆర్థిక పునరుజ్జీవనం అవసరం అని భావించాం. ఆ దిశగా రాష్ట్ర అప్పులను రీస్ట్రక్చర్ చేయించే ప్రయత్నంలో ఉన్నాం. ఇటీవల అమెరికా పర్యటనలో ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితో సమావేశమయ్యాం. తక్కువ వడ్డీలతో రాష్ట్రాభివృద్ధికి అవసరమైన నిధులు సమకూర్చుకునే అంశంపై మా మధ్య సానుకూల చర్చలు జరిగాయని చెప్పడానికి సంతోషిస్తున్నాను. గతంలో మాదిరిగా అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి... రాష్ట్ర ప్రజల నెత్తిన మోయలేని భారం మోపే పనులు మేం చేయబోం అని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామన్నామని దాన్ని అక్షరాలా అమలు చేస్తున్నామని తెలిపారు రేవంత్ రెడ్డి. ఇచ్చిన మాట ప్రకారం ప్రజాపాలన సాగిస్తున్నామని... ప్రజలందరికీ సామాజిక న్యాయం, సమానావకాశాలు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు.

## పేదవాడి ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

అన్న క్యాంటీన్లను ఏర్పాటుచేస్తున్నామన్నారు. దివంగత నేత ఎన్టీఆర్ మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన నియోజకవర్గం గుడివాడని చంద్రబాబు గుర్తుచేశారు. ఎంతోమంది ఆకలి తీర్చిన అన్నపూర్ణగా డొక్కా సీతమ్మ పేర్గాంచారన్నారు. సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత తిరుమల వెళ్లిన ఎన్టీఆర్ అన్నదానం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చంద్రబాబు తెలిపారు. అరకొర సంపాదనతో జీవించే వారికి అన్న క్యాంటీన్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 203 అన్న క్యాంటీన్లు పెట్టామని.. వీటికోసం రూ.130 కోట్లు ఖర్చుచేశామన్నారు. 4 కోట్ల 60 లక్షల మందికి భోజనం పెట్టామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభించిన అన్న క్యాంటీన్లను వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అప్పటి సీఎం జగన్ మూసివేశారని.. పేదవాడి ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను మూసివేయొద్దని చెప్పినా పట్టించుకోలేదన్నారు.

## ఎస్ఎస్ఎల్వీ -డీ 3 ప్రయోగానికి కౌంట్‌డౌన్

ప్రయోగించనున్న రాకెట్ల వివరాలను వెల్లడించారు. నవంబర్‌లో గగన్‌యాన్ రాకెట్, నావిక్ శాట్ ప్రయోగం చేస్తున్నట్లు వివరించారు. ఈ ఏడాదిలో పీఎస్ఎల్వీ రాకెట్ ప్రయోగం ద్వారా ప్రోబ్ శాటిలైట్ నింగిలోకి వెళ్తుందని అన్నారు. నాసా వారి నిస్సార్ ప్రయోగాన్ని వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. పీఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీ, ఎం కె3, ఎల్వీఎం 3 రాకెట్ ప్రయోగాల ద్వారా నింగిలోకి విభిన్న ఉపగ్రహాలు పంపనున్నట్లు వివరించారు. మరో ఏడాదిలో రాడార్ ఇమేజింగ్ శాటిలైట్, జియో ఇమేజింగ్ శాటిలైట్, టెక్నాలజీ డెవలప్‌మెంట్ శాటిలైట్, టీడీఎస్ రాకెట్ ప్రయోగాలకు సిద్ధమవుతుందని చైర్మన్ సోమనాథ్ వెల్లడించారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జెండా ఎగురేసిన పలువురు ప్రముఖులు



**హైదరాబాద్, ఆగస్ట్15 (క్విక్ టుడే న్యూస్) :** తెలంగాణవ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హైదరాబాద్‌లో అంబేద్కర్ సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆమె పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పరేడ్ గ్రౌండ్‌లో అమరవీరులకు సీఎం రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. అలాగే తన నివాసంలోనూ జెండా ఎగరేసి వందనం సమర్పించారు. ఇక శాసనమండలిలో చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, అసెంబ్లీ ఆవరణలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. వివిధ జిల్లాల్లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రులు పాల్గొన్నారు. ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కొత్తగూడెంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, మహబూబ్‌నగర్‌లో జూపల్లి కృష్ణారావు, ఖిలావరంగల్ కోటలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, హనుమకొండలో కొండా సురేఖ, ములుగులో సీతక్క, సిద్దిపేటలో పొన్నం ప్రభాకర్ జాతీయ జెండా ఎగుర వేశారు. మిగతా జిల్లా కేంద్రాల్లో కలెక్టర్లు, ఎస్పీలు జెండాలను ఎగురవేశారు. తెలంగాణ భవన్‌లోనూ స్వాతంత్య దినోత్స వేడుకలు ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకున్న ఆయన.. వారికి ఘన నివాళులర్పించారు.

### ఔటర్ రింగ్‌రోడడుపై

## ఘోర రోడ్డు ప్రమాదం

### రెండు వాహనాలు ఢీకొని ఐదురుగు దుర్మరణం

**హైదరాబాద్, ఆగస్ట్15 (క్విక్ టుడే న్యూస్) :** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద గోల్కొండ ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. తుక్కుగూడ వైపు నుంచి శంషాబాద్ వైపు వెళ్తున్న రెండు కార్లు ఒకదాన్ని మరొకటి ఢీకొని ఐదుగురు మృతిచెందారు. ముందు వెళ్తున తుపాన్ వాహనాన్ని వెనక నుంచి బొలెరో ఢీకొట్టడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. మృతులంతా తుపాన్ వాహనంలో ప్రయాణిస్తున్న వారే. వీరిని వనపర్తి జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. యాదాద్రి దైవ దర్శనానికి వెళ్లి వస్తుండగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. అయితే బొలెరో వాహనంలో ప్రయాణిస్తున్న వారంతా యువకులు కాగా వారికి ఎలాంటి గాయాలు కాలేదు. ప్రమాదంలో తుపాన్ డ్రైవర్ తాజ్, వరాలు, దీక్షిత(13) మరో రెండు నెలల చిన్నారి మృతిచెందారు. బొలెరో డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడం వల్లే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. గురువారం సాయంత్రం ఈ ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఔటర్ రింగు రోడ్డుపై తుఫాన్ వాహనాన్ని అతివేగంతో వచ్చిన ఓ కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. దాంతో పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకుని తీవ్రంగా గాయపడిన 14 మందిని దగ్గరలోని ఆసుపత్రికి తరలించారు. ప్రమాద వివరాలు, మృతుల పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## కాకినాడలో కూతురు ఆద్యతో పవన్ సెల్ఫీ

**కాకినాడ, ఆగస్ట్15 (క్విక్ టుడే న్యూస్) :** స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాకినాడలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో జాతీయ జెండా ఎగురవేశారు. అక్కడకు పవన్‌తోపాటు ఆయన తనయ ఆద్య కూడా వెళ్లారు. ఆమెతో కలిసి పవన్ తీసుకున్న సెల్ఫీ నెట్టింట వైరల్‌గా మారింది. కుమార్తెతో డిప్యూటీ సీఎం సెల్ఫీ తీసుకుంటున్న దృశ్యాలు షేర్ చేస్తూ రేణూ దేశాయ్ ఆసక్తికర పోస్ట్ పెట్టారు. నాన్నతోపాటు స్వాతంత్య్ర దినోత్సవానికి వెళ్లనా?' అని ఆద్య నన్ను అడిగింది. తండ్రితో సమయాన్ని గడపాలనుకోవడం, ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తుల జీవితం ఎలా ఉంటుందో తను చూడాలనుకోవడం నాకు ఆనందం కలిగించింది. ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం వాళ్ల నాన్న చేసే సేవలను ఆద్య అర్థం చేసుకుంది. ఆయన్ను ప్రశంసించింది' అని రేణూ పేర్కొన్నారు.

## విరాళాలతో అన్న క్యాంటీన్ల ఏర్పాటు

### పచ్చరంగు ఎలా వేస్తారన్న కాకాణి

**అమరావతి, ఆగస్ట్15 (క్విక్ టుడే న్యూస్) :** ఏపీ ప్రభుత్వం గురువారం నుంచి ప్రారంభించిన అన్న క్యాంటీన్లపై మాజీ మంత్రి, వైసీపీ నాయకుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రజల నుంచి విరాళాలు సేకరించి అన్నక్యాంటీన్లు ప్రారంభించడం, వాటికి పచ్చ రంగు వేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. క్యాంటీన్లలో ఫొటోలు చంద్రబాబువి , విరాళాలు ప్రజలవా అంటూ నిలదీశారు. గురువారం నెల్లూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వ పథకాలను ఎత్తివేసి పేదలకు పప్పన్నం పెడుతున్నారని విమర్శించారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన బాబు 16 మంది సీనియర్ ఐపీఎస్‌లను వేధించడం అనైతిక పాలనకు పరాకాష్ట అని ఆరోపించారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన నాటి నుంచే టీడీపీ నాయకులు ఇసుక దోపిడి చేస్తున్నారని, 40 లక్షల టన్నుల ఇసుకను స్టాక్‌యార్డుల నుంచి మాయం చేశారని ఆరోపించారు.

### రాజ్యసభకు తెలంగాణేతర

## వ్యక్తిని ఎలా పంపిస్తారు?

### తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టారు

### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేతలు

**హైదరాబాద్, ఆగస్ట్15 ((క్విక్ టుడే న్యూస్) :** రాజ్యసభకు తెలంగాణెళితర వ్యక్తిని ఎంపిక చేయడంపై బిఆర్ఎస్ మండిపడింది. కె.కేశవరావు(కేకే) రాజీనామా చేసిన రాజ్యసభ స్థానానికి కాంగ్రెస్ నాయకుడు అభిషేక్ మను సింఘ్వి పేరు ప్రకటించడంపై బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణెళితర వ్యక్తికి ఎంపీ సీటు కేటాయించడంపై కాంగ్రెస్ అధిష్ఠానంపై బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ నిప్పులు చెరిగారు. తెలంగాణకు చెందిన నేతలు అధిష్ఠానానికి కనిపించడం లేదా అంటూ ధ్వజమెత్తున్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర అస్తిత్వం, ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టిందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. అధిష్ఠానం పెద్దలు తెలంగాణ కాంగ్రెస్ నేతలను కీలుబొమ్మల్లా ఆడిస్తున్నారని ఆయన మండిపడ్డారు. రాజ్యసభ సభ్యత్వానికి కేకే రాజీనామా చేస్తే ఆ పార్టీ తరఫున అభ్యర్థిగా నిలబెట్టేందుకు వీహెచ్ సహా బీసీ, ఎస్సీ, మైనార్టీ నాయకులు వారికి కనిపించలేదా అంటూ ప్రశ్నించారు. తెలంగాణ విషయంలో అభిషేక్ సింఘ్వి ఏ రోజూ సానుకూలంగా స్పందించలేదని, అలాంటి వారికి ఎలా సీటు కేటాయిస్తారని వద్దిరాజు ధ్వజమెత్తారు.

### సాగర్ ఆయకట్టుకి గోదావరి

# జలాలు తరలింపు లక్ష్యం

### జిల్లాలోని 6.74లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తాం

### రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం, ఆగస్ట్15 (క్విక్ టుడే న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నాగార్జున సాగర్ ఆయకట్టుకి గోదావరి జలాలు తరలించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జిల్లాలోని 6.74లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు తుమ్మల తెలిపారు. వ్యవసాయానికి గోదావరి జలాలు అందించేందుకు భద్రాద్రి రాముడి సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటిచ్చారని మంత్రి చెప్పారు. అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా వైరాలో ఏర్పాటు చేసిన మూడో విడత రైతు రుణమాఫీ భారీ బహిరంగ సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. రాజీవ్ కెనాల్ ద్వారా వైరా ప్రాజెక్టుకి గోదావరి జలాలు అందించడం కోసం సీతారామ ప్రాజెక్టు మూడు పంపు హౌస్‌లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ప్రారంభించినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన కేవలం మూడు, నాలుగు నెలల్లోనే రూ.600 కోట్లతో సీతారామ ప్రాజెక్టు స్ట్రక్చర్స్ ఏర్పాటు చేసి నీళ్లు విడుదల చేసినట్లు ఆయన చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గంలో రాజీవ్ కెనాల కోసం భూములు ఇచ్చిన రైతన్నలకు చేతులెత్తి నమస్కరించారు. భూములు ఇచ్చిన ప్రతి అన్నదాతకూ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దేవుడు దయవల్ల కృష్ణా, గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు వచ్చాయంటూ మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. జిల్లాలో నాగార్జున సాగర్ ఆయకట్టు కింద పంటలకు సాగునీరు అందించే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తున్నట్లు మంత్రి తుమ్మల చెప్పారు. సీతారామ ప్రాజెక్టు మిగులు పనులకు రూ.10వేల కోట్లు ఖర్చయినా ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే నాలుగేళ్లల్లో పూర్తి చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. పాలేరు రిజర్వాయర్‌కు గోదావరి జలాలు తరలించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, జిల్లా రైతుల కోరికని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

# శభాష్.. రంగనాథ్

### హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ప్రశంసలు



**హైదరాబాద్, ఆగస్ట్15 (క్విక్ టుడే న్యూస్) :** హైడ్రా చేపడుతున్న కూల్చివేతలపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నా.. ఆ సంస్థ కమిషనర్ ఏవీ రంగనాథ్ వెనకడుగు వేయకపోవడం పట్ల మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి ప్రశంసించారు. భాగ్యనగర వ్యాప్తంగా హైడ్రా చేపడుతున్న కూల్చివేతలపై మురళి గురువారం ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన ఏవీ రంగనాథ్ పై ప్రశంసల వర్షం కురిపించారు. దీంతోపాటు ఓ పాలనపరమైన సూచన కూడ చేశారు. 'రంగనాథ్ శభాష్.. మంచి పని చేస్తున్నారు. అలాగే ముందుకు సాగండి. ప్రజాప్రతినిధులు చాలా మంది దీనిని సహజంగా తీసుకొని అడ్డగోలుగా ప్రభుత్వ, చెరువు శిఖం భూములను ఆక్రమిస్తున్నారు. గత పాలకులు మేం తింటాం మీరు తినండి అని అందరిని దొంగలుగా మార్చారు. లక్షల కోట్ల భూములను, ప్రాణాలను రక్షించే చెరువులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. భవిష్యత్తు తరాలకు మంచి పర్యావరణాన్ని అందించాలి' అని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌కి తెలంగాణ సీఎంవో, డీజీపీ అధికారిక ఎక్స్ అకౌంట్లను ట్యాగ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి రంగనాథ్‌కి పూర్తి ప్రోత్సాహాన్ని ఇవ్వాలని ఆయన కోరారు. మనం విధుల్లో పారదర్శకంగా ఉండడమే కాదు ఉన్నట్టు కూడా కనిపించాలని, ఇది రంగనాథ్‌కి తాను ఇస్తున్న అడ్మినిస్ట్రేటివ్ టిప్ అని ఎక్స్‌లో రాసుకొచ్చారు. ముఖ్యమంత్రి హైడ్రాని మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు. హైదరాబాద్ వ్యాప్తంగా హైడ్రా చేపడుతున్న కూల్చివేతలపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ప్రజాప్రతినిధులు ప్రత్యక్షంగా వ్యతిరేకిస్తున్నారు. ఆగస్టు 13న ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆ సంస్థ కమిషనర్ ఏవీ రంగనాథపై తీవ్ర విమర్శలు చేయగా, నిన్న ఎంఐఎం కార్పొరేటర్లు హైడ్రా తీరుపై మేయర్, కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఆ ఏజెన్సీని రద్దు చేయాలని కౌన్సిల్లో తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాలని మజ్లిస్ కార్పొరేటర్లు బుధవారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్ ఆమ్రపాలి కాటలను కలిసి వినతిపత్రం అందజేశారు. దీంతో ఇన్నాళ్లూ దూకుడుగా వ్యవహరించిన హైడ్రా.. ఇప్పుడు ఏం చేయనుందన్నది చర్చనీయాంశంగా మారింది. చెరువులు, పార్కులు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణేళి లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ(హైడ్రా) ఏర్పాటు చేసింది. ఇన్స్పెక్టర్ జనరల్(ఐజీ) స్థాయి ఐపీఎస్ అధికారి ఏవీ రంగనాథ్‌ని కమిషనర్‌గా నియమించింది.

### నష్టపోయిన రాష్ట్రాన్ని

## పునరుద్ధరిద్దాం

### స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

**అమరావతి, ఆగస్ట్15 ((క్విక్ టుడే న్యూస్) :** వైసీపీ పాలనలో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని బాగుచేసుకోవడానికి అందరం కలిసికట్టుగా కృషిచేయాలని ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సూచించారు. అమరావతిలో స్వాతంత్య దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు అందరికీ శు భాకాంక్షలు చెప్పారు. గురువారం నాడు అమరావతిలో పర్యటించారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ... ప్రజా సంక్షేమానికి చంద్రబాబు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఇప్పుడు మనం ఆనందంగా స్వాతంత్యం÷-ర జరుపుకుంటున్నామంటే పూర్వం ఎందరో పెద్దల ప్రాణ త్యాగ ఫలితమేనని అన్నారు. దేశ, రాష్ట్ర అభివృద్ధి కోసం అందరం బాధ్యతతో పనిచేయాలని సూచించారు. అసెంబ్లీ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీలో అర్థవంతమైన చర్చ జరగడానికి వారి పాత్ర ఎంతో ఉందని చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు.

### ట్రైనీ డాక్టర్‌ను క్రూరంగా

## హత్య చేశారు

### మాజీ పీసీసీ అధ్యక్షులు శైలజానాథ్

**అమరావతి, ఆగస్ట్15 ((క్విక్ టుడే న్యూస్) :** వెస్ట్ బెంగాల్‌లో ట్రైనీ డాక్టర్‌ని అత్యాచారం చేసి అత్యంత క్రూరంగా హింసించి హత్య చేశారని ఏపీ మాజీ పీసీసీ అధ్యక్షులు శైలజానాథ్ అన్నారు. డాక్టర్ హత్యని నార్మల్ సంఘటనలా ట్రీట్ చేస్తున్నారని మండిపడ్డారు. దర్యాప్తుని చూస్తుంటే బాదేస్తుందని చెప్పారు. గురువారం నాడు విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో శైలజానాథ్ మీడియాతో మాట్లాడుతూ... కరోనా సమయంలో ఎంతో మంది డాక్టర్లు చనిపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ట్రైనీ డాక్టర్‌ని చాలా హింసించి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లికి కూతురి మొఖం కూడా చూపించలేదని వాపోయారు. వైద్యురాలిని చంపిన వ్యక్తిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలను సమాజం ఉపేక్షించకూడదని చెప్పారు. అక్కడ సాక్ష్యాలని కొందరు దుండగులు తారుమారు చేస్తున్నారని ఆరోపించారు. ప్రొటెస్ట్ చేసేవారిపై దాడులు చేయడం ఏంటని ప్రశ్నించారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు నిందితులని వెంటనే కఠినంగా శిక్షించాలని శైలజానాథ్ డిమాండ్ చేశారు. మరోవైపు.. దేశ ప్రజలకు ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి స్వాతంత్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు స్వాతంత్య దినోత్సవం సందర్భంగా గురువారం నాడు విజయవాడ ఏపీసీసీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని షర్మిల ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎంతో మంది త్యాగాల ఫలితం మనకు సిద్ధించిన స్వాతంత్య్రమని అన్నారు. మహనీయులకు అందరికీ కాంగ్రెస్ పార్టీ పక్షాన ఘన నివాళులు తెలుపుతున్నామని చెప్పారు. గత పదేళ్లుగా బీజేపీ ఈ దేశంలో అధికారంలో ఉందన్నారు. ఈ దేశానికి స్వాతంత్యం తెచ్చింది, ప్రగతికి పునాదులు వేసింది కాంగ్రెస్ పార్టీ అని షర్మిల పేర్కొన్నారు.

### వడ్డీ వ్యాపారి వేధింపులు

## వివాహిత ఆత్మహత్య

**ఏలూరు, ఆగస్ట్15 (క్విక్ టుడే న్యూస్) :** వడ్డీ వ్యాపారి ఆగడాలకు ఓ వివాహిత బలై పోయింది. నలుగురిలో వడ్డీ వ్యాపారి చేసిన అవమానం తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంది. నూజివీడు మండలం ముక్కొల్లుపాడు గ్రామానికి చెందిన సక్కు అనే వివాహిత స్థానికంగా ఉండే ఓ వ్యాపారి వద్ద అప్పు తీసుకుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వ్యవసాయ పనులు లేక ఆమె ఆర్థికంగా ఇబ్బందులు పడుతోంది. అయితే అదే సమయంలో తన వద్ద తీసుకున్న అప్పు చెల్లించాలంటూ వడ్డీ వ్యాపారి ఒత్తిడి చేశాడు. పనులు లేక ఇబ్బందులు పడుతున్నామని కొన్ని రోజులు ఆగిన తర్వాత చెల్లిస్తానంటూ సక్కు ప్రాధేయపడింది.
అయితే ఆమె ఇంటికి వచ్చిన నిందితుడు నగదు చెల్లించాలంటూ డిమాండ్ చేశాడు. చుట్టుపక్కల వారు రావడంతో మరింత రెచ్చిపోయి నానా మాటలు అని అవమానించాడు. దీంతో తీవ్ర మనోవేదనకు గురైన సక్కు ఇంట్లో ఎవరూ లేని సమయంలోఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. విషయాన్ని గోప్యంగా ఉంచిన గ్రామపెద్దలు రాజీ చేసేందుకు చర్చలు జరిపారు. అయితే ఘటనపై సమాచారం అందుకున్న ఏలూరు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. మహిళ బలవన్మరణానికి పాల్పడడంతో వడ్డీ వ్యాపారిపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


## తిరుమల శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు



**తిరుమల, ఆగస్ట్15 ((క్విక్ టుడే న్యూస్) :** తిరుమల శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు గురువారం నుంచి శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారిని పవిత్ర మండపంలోని యాగశాలకు తీసుకువచ్చి హోమాలు తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సంపంగి ప్రాకారంలో వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధ ద్రవ్యాలతో విగ్రహాలకు అభిషేకం చేశారు. వేద పండితులు పంచసూక్తాలను పఠించారు. ఆ తర్వాత మొదటిరోజు పవిత్ర ప్రతిష్ట , మధ్యాహ్నం స్వామి, అమ్మవార్లకు విశేష సమర్పణ చేశారు. పవిత్రోత్సవాల కారణంగా ఆలయంలో తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవలను టీటీడీ రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం ఇతర అధికారులు పాల్గొన్నారు.



# డబుల్ ఇస్మార్ట్ ప్రేక్షకులకు నిరాశే




ఇస్మార్ట్ శంకర్'తో రామ్‌లోని సరికొత్త కోణాన్ని దర్శకుడు పూరి జగన్నాథ్ ఆవిష్కరించారు. ఆ కలయికలో కొనసాగింపుగా 'డబుల్ ఇస్మార్ట్' రూపొందింది. సంజయ్‌దత్ ఇందులో కీలక పాత్ర పోషించడం సినిమాకి మరింత ఆకర్షణగా నిలిచింది. బిగ్ బుల్ (సంజయ్‌దత్) విదేశాల్లో విలాసాలతో జీవిస్తూ చీకటి సామ్రాజ్యాన్ని నడుపుతుంటాడు. భారతదేశాన్ని ముక్కలు చేయాలనేది అతని కల. అతని కోసం ఇంటెలిజెన్స్ ఏజెన్సీ 'రా' వేట కొనసాగుతూ ఉంటుంది. ఇంతలో బిగ్‌బుల్ మెదడులో కణితి ఉందని, దాని ప్రభావంతో కొన్ని నెలలు మాత్రమే బతికే అవకాశం ఉందని వైద్యులు చెబుతారు. మరో వందేళ్ల ప్రణాళికలతో బతుకుతున్న బిగ్ బుల్ తాను చనిపోకూడదని, ఎలాగైనా బతకాలనుకుంటాడు. అందుకు మార్గాల్ని అన్వేషించినప్పుడు మెదడులో చిప్ పెట్టుకుని హైదరాబాద్‌లో జీవిస్తున్న ఒకే ఒక్కడు ఇస్మార్ట్ శంకర్ (రామ్) పేరు తెరపైకొస్తుంది. బిగ్ బుల్ మెమొరీస్ అన్నీ కాపీ చేసి, ఇస్మార్ట్ శంకర్ మెదడులోని చిప్‌లో పేస్ట్ చేస్తారు. దాంతో శరీరం ఇస్మార్ట్ శంకర్‌ది అయినా, ఆలోచనలన్నీ బిగ్ బుల్‌వే కాబట్టి అతనికి మరణం ఉండదనేది వాళ్ల ప్లాన్. మరి ఇస్మార్ట్ శంకర్‌లోకి బిగ్ బుల్ ఆలోచనలు వచ్చాక ఏం జరిగింది?ఇస్మార్ట్ ఎలాంటి లక్ష్యంతో ఉంటాడు?అతని సొంత జ్ఞాపకాలు, అతని ప్రేమ, లక్ష్యాలు ఏమయ్యాయి అన్నది చిత్ర కథ. ఇస్మార్ట్ శంకర్' కొనసాగింపునకు తగ్గ సరకున్న కథనే రాసుకున్నాడు పూరి జగన్నాథ్. ఒక లక్ష్యంతో ఉన్న కథానాయకుడి మెదడులోకి మరో వ్యక్తి వస్తే ఎలా అనే కాన్‌ఫ్లిక్ట్ తొలి సినిమాకి దీటుగానే అనిపిస్తుంది. మరోవైపు ఇస్మార్ట్ పాత్రకు బ్రాండ్‌గా మారిపోయిన రామ్ ఉండనే ఉన్నాడు. ఈసారి ఎలాగైనా హిట్ కొట్టాలని ఎక్కువ జాగ్రత్తపడ్డారో లేక, తన పాత సినిమాల్ని గుర్తు చేయాలనుకున్నాడో తెలియదు. అర్థవంతంగా లేని అలీ ట్రాక్‌తోనూ.. తన శైలి వేగం, పదును లేని కథనంతో చాలా చోట్ల సన్నివేశాల్ని పూరి జగన్నాథ్ సాగదీశాడు. పోశమ్మ కథని పరిచయం చేస్తూ సినిమా మొదలవుతుంది. ఆ ఎపిసోడ్‌తోనే హీరో ప్రతీకారం తీర్చుకోవడం కోసం ఎదురు చూస్తున్నాడని, ఇదొక ప్రతీకార కథ అని అర్థమైపోతుంది. తొలి సన్నివేశంలోనే దాదాపుగా కథ రివీల్ అయిపోయి, చాలాసేపు అక్కడే ఆగిపోతుంది. తెరపై పాత్రలు పరిచయం అవుతుంటాయి, సన్నివేశాలు సాగిపోతుంటాయి తప్ప ప్రేక్షకుడికి మాత్రం ఎలాంటి అనుభూతి కలగదు. రామ్ పోతినేని తన బ్రాండ్ ఇస్మార్ట్ నటనతోనూ, హీరోయిన్‌తో కలిసి చేసే అల్లరే కాస్త ఉపశమనం. మరోవైపు బోకా పాత్రలో అలీ పరిచయం, విచిత్రమైన వేషధారణ కొద్దివరకు హాస్యం పంచినా, ఆ ట్రాక్ సాగుతున్న కొద్దీ ప్రేక్షకులకు చికాకు తెప్పిస్తుంది. ద్వితీయార్థంలోనైనా మలుపులేమైనా ఉంటాయేమోనని ఎదురు చూస్తే అక్కడా నిరాశే. హీరో ఎందుకు ప్రతీకారంతో రగిలిపోతుంటాడో, బిగ్ బుల్ ఇండియా రాక వెనక ఎవరున్నారో రివీల్ అయ్యే అంశాలు తప్ప మరేదీ ఆకట్టుకోదు. ద్వంద్వార్థాలతో కూడిన చాలా సంభాషణలు, కొన్ని పాత్రల హావభావాలు చాలా చోట్ల ఇబ్బంది పెడతాయి. మదర్ సెంటిమెంట్ పర్వాలేదనిపిస్తుంది. మెమొరీ కాపీ, పేస్ట్ అంటూ కథ రాసుకున్న పూరి జగన్నాథ్ తన సినిమాల్లోని హీరోల్ని, కొన్నిచోట్ల అపరిచితుడు పాత్రని పేస్ట్ చేసి సినిమా తీశాడేమో అనిపిస్తుంది. ఇస్మార్ట్ శంకర్ సినిమాలో రామ్‌ని చూసినప్పుడు అతని కోసమే పుట్టిన పాత్ర అనిపించింది. మరోసారి ఆ పాత్రపై తన ప్రభావం చూపించాడు రామ్. హుషారైన మేనరిజమ్స్, డ్యాన్స్, డైలాగ్ డెలివరీతో మరోసారి అదరగొట్టాడు. ఈసారి కొన్నిచోట్ల సెంటిమెంట్ కూడా పండించి తన పాత్రకి పూర్తి న్యాయం చేశాడు. కావ్య థాపర్ అందంగా కనిపించింది. పూరి సినిమా హీరోయిన్ అనిపించుకుంది. డ్యాన్స్, యాక్షన్ సన్నివేశాల్లోనూ ప్రభావం చూపించింది. సంజయ్‌దత్ పాత్ర గురించి చెప్పుకోవల్సినంత ఏమీ లేదు. నటన పరంగా ఆయన తక్కువ చేసిందేమీ లేదు కానీ, ఆ పాత్రలోనే బలం లేదు. పూరి సినిమాల్లో అలీ చేసే ట్రాక్‌లు చాలాసార్లు ఫలితాన్నిచ్చాయి. కానీ ఈ సినిమాలో ఆ ట్రాక్ సాగదీతగా అనిపిస్తుంది. మకరంద్ దేశ్‌పాండే, గెటప్ శ్రీను, ఝాన్సీ, ప్రగతి తదితరులు పాత్రల పరిధి మేరకు నటించారు. సాంకేతిక విభాగాల్లో మణిశర్మ సంగీతం, జియాని గియాన్నెలి, శ్యామ్ కె.నాయుడు ఛాయాగ్రహణం మెప్పిస్తాయి. పాటల చిత్రీకరణ, పోరాటాలు కూడా మెప్పించే అంశాలే.

# ప్రేక్షకుల నిర్ణయం

## ఎమర్జెన్సీ' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో కంగనా రనౌత్

నటనకు ఫుల్‌స్టాప్ పెట్టనున్నారంటూ వస్తోన్న వార్తలపై కంగనా రనౌత్ మరోసారి స్పందించారు. తన తాజా చిత్రం 'ఎమర్జెన్సీ' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఆమె ఈ విషయంపై మాట్లాడారు. ఇండస్ట్రీలో కొనసాగాలా.. లేదా అనేది ప్రేక్షకులు నిర్ణయిస్తారన్నారు. 'నేను నటిగా కొనసాగాలా.. వద్దా అనేది ప్రేక్షకుల తీర్పుపై ఆధారపడి ఉంటుంది. రాజకీయాల్లోకి వస్తానని ఎప్పుడూ అనుకోలేదు. కానీ, ప్రజలు నన్ను గెలిపించి నాయకురాలిని చేశారు. ఏ పార్టీ తరఫున పోటీ చేశాననేది పక్కన పెడితే.. నేను ఎన్నికల్లో పోటీ చేయాలని ప్రజలు బలంగా కోరుకున్నారు. అందుకే నన్ను గెలిపించారు. అలాగే 'ఎమర్జెన్సీ' ఫలితంపై నా నటన జీవితం ఆధారపడి ఉంది. నేను అనుకున్న విజయం సొంతమైతే ఇండస్ట్రీలో ఉంటాను. ఒకవేళ రాజకీయాల్లో నా అవసరం ఎక్కువ ఉందని భావిస్తే ఆ రంగంలోనే కొనసాగుతా. మనకు అవసరమైన, గౌరవనీయమైన చోట ఉండాలి. ప్రస్తుతానికి ఈ విషయంలో నేను ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు' అని చెప్పారు. ఇక కంగనా నటించిన తాజా చిత్రం 'ఎమర్జెన్సీ' ఎట్టకేలకు విడుదలకు సిద్ధమైంది. పలు వాయిదాల అనంతరం సెప్టెంబర్ 6న ప్రేక్షకుల ముందుకు రానుంది. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జీవితం ఆధారంగా ఈ సినిమాని తెరకెక్కించారు. ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తూ నిర్మాతగానూ వ్యవహరించిన కంగనా ఇందిరాగాంధీ పాత్రలో నటించారు. జయప్రకాష్ నారాయణ్ పాత్రలో అనుపమ్ ఖేర్, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ పాత్రలో శ్రేయస్ తల్పడే కనిపించనున్నారు.

# తెలంగాణ సంస్కృతికి దగ్గరగా పొట్టేల్

మల్లేశం, వకీల్‌సాబ్ సినిమాలతో నటిగా మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న టాలీవుడ్ భామ అనన్య నాగళ్ల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం పొట్టేల్. 'సవారీ' ఫేం సాహిత్ మోత్ఖురి డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో యువ చంద్ర కృష్ణ హీరోగా నటిస్తున్నాడు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో సాగే కథాంశంతో తెరకెక్కుతున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదల చేసిన బుజ్జి మేక సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది. తాజాగా స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు. గుర్రంగట్టు ప్రాథమిక పాఠశాల ముందు తన కుటుంబంతో దిగిన లుక్ ఒకటి షేర్ చేస్తూ.. ఈ మూవీని దసరా కానుకగా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. అయితే విడుదల తేదీ ఎప్పుడనేది క్లారిటీ ఇవ్వాల్సి ఉంది. పొట్టేల్ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బోనాల పండుగను హైలెట్ చేస్తున్న దృశ్యాలు.. వేడుకల్లో అమ్మవారి ముందు పొట్టేల్‌ను బలి ఇవ్వడం, జోగిని రంగం ప్రదర్శించడం లాంటి విషయాలు సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ చిత్రాన్ని ఎన్ఐఎస్ఏ ఎంటర్‌టైనర్‌మెంట్ బ్యానర్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రగ్యా సన్నిధి క్రియేషన్స్ బ్యానర్‌పై సురేష్ కుమార్ సడిగే సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో అజయ్, ప్రియాంక శర్మ, తనస్వి చౌదరీ, నీల్ సీన్, ఛత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.






# మరో సినిమాను లైన్‌లో పెట్టిన విశ్వక్‌సేన్

టాలీవుడ్ యాక్టర్ విశ్వక్‌సేన్ ఇటీవలే గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. ప్రస్తుతం రవితేజ ముళ్లపూడి దర్శకత్వంలో మెకానిక్ రాకీ సినిమాలో నటిస్తున్నాడు విశ్వక్ సేన్. ఈ మూవీలో మీనాక్షి చౌదరి, శ్రద్దాశ్రీనాథ్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ మూవీ అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా విశ్వక్‌సేన్ కొత్త సినిమా వీఎస్ 13 ప్రీ లుక్ విడుదల చేయగా.. విశ్వక్‌సేన్ వైట్ షర్ట్ అండ్ ఖాకీ ప్యాంట్‌లో పిస్తోల్‌తో గ్యాంగ్ వార్‌ను నియంత్రించే పోలీస్‌గా కనిపిస్తున్న హాఫ్ లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. తాజాగా వీఎస్13 లాంచ్ చేశాడు విశ్వక్‌సేన్. ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. శ్రీధర్ గంటా కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రొడక్షన్ నంబర్ 8గా రానున్న ఈ మూవీ షూటింగ్ త్వరలోనే షురూ కానుంది. నానితో దసరా లాంటి బ్లాక్ బస్టర్ హిట్‌ను అందించిన శ్రీలక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి దీనిని తెరకెక్కిస్తున్నాడు. హిట్ తర్వాత ఈ చిత్రంలో విశ్వక్‌సేన్ మరోసారి పోలీసాఫీసర్ గెటప్‌లో కనిపించబోతున్నాడు. హై ఆక్టేన్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో కన్నడ భామ సంపద హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రానికి కిశోర్ కుమార్ సినిమాటోగ్రఫర్.




# సాదాసీదాగా మిస్టర్ బచ్చన్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈసారి బాక్సాఫీస్ పోటీలో నిలిచిన చిత్రాల్లో 'మిస్టర్ బచ్చన్' ఒకటి. టీజర్, ట్రైలర్లలో రవితేజ మార్క్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైన్‌మెంట్ పుష్కలంగా కనిపించడం.. పాటల్లో భాగ్యశ్రీ అందచందాలు ఆకట్టుకోవడంతో ప్రేక్షకుల్లో దీనిపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. దమ్ము, ధైర్యం, నిజాయితీ కలిగిన ఇన్‌కమ్ ట్యాక్స్ ఆఫీసర్ బచ్చన్ నమ్మిన విలువల కోసం అవసరమైతే దేశ ప్రధాని మాటకైనా ఎదురు చెప్పేందుకు వెనకాడడు. అతను ఓసారి అవినీతి పరుడైన ఓ పొగాకు వ్యాపారిపై రైడ్ చేసి పెద్ద మొత్తంలో నల్లధనాన్ని పట్టుకుంటాడు. కానీ, పై అధికారులు బచ్చన్‌ను ఉద్యోగం నుంచి సస్పెండ్ చేస్తారు. దీంతో అతను సొంతూరు కోటిపల్లికి వెళ్లి ఆర్కెస్ట్రా ట్రూప్ పెట్టుకుంటాడు. అక్కడే జిక్కీ (భాగ్యశ్రీ)ని చూసి తొలి చూపులోనే మనసు పారేసుకుంటాడు. వీళ్ల ప్రేమను పెద్దల అంగీకారంతో పెళ్లి పీటలెక్కిద్దామనుకుంటున్న తరుణంలో.. బచ్చన్‌కు మళ్లీ ఉద్యోగంలో చేరమని ఆదాయపన్ను శాఖ నుంచి ఫోన్ వస్తుంది. దీంతో ఓవైపు పెళ్లి సెట్టయినా తన డ్యూటీలో భాగంగా ఎంపీ ముత్యం జగ్గయ్య (జగపతిబాబు) ఇంట్లో రైడ్ చేయాల్సి వస్తుంది. దేశ చరిత్రలోనే ఆదాయ పన్ను శాఖ చేసిన ఓ అతి పెద్ద రైడ్‌ను ఆధారం చేసుకొని హిందీ రైడ్‌ను రూపొందించిన సంగతి తెలిసిందే. హరీష్ ఆ కథనే తనదైన శైలి మార్పులు – చేర్పులతో.. రవితేజ మార్క్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైన్‌మెంట్ జోడించి సరికొత్తగా తెరపై చూపించే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా మాతృకతో పోల్చితే ఈ చిత్ర విషయంలో హరీష్ చేసిన పెద్ద మార్పు.. అక్కడ లేని లవ్‌ట్రాక్‌ను ఇక్కడ జోడించడమే. అదే ఈ సినిమాకి ప్రధాన బలం. ప్రథమార్ధాన్ని నిలబెట్టడంలో.. ప్రేక్షకులకు కావాల్సినంత కాలక్షేపాన్నివ్వడంలో ఈ ట్రాకే ముఖ్య భూమిక పోషించింది. మిస్టర్ బచ్చన్ పేరు వెనకున్న కథ.. ఆ క్యారెక్టర్‌ను ఎస్టాబ్లిష్ చేసిన విధానం అలరిస్తాయి. బచ్చన్ సస్పెండ్ అయ్యి కోటిపల్లికి చేరడంతో కథ రొమాంటిక్ కోణంలోకి మలుపు తిరుగుతుంది. పాత హిందీ క్లాసిక్స్‌తో ముడిపెట్టి నాయకానాయికల లవ్‌ట్రాక్‌ను నడిపిన తీరు.. వాళ్ల మధ్య నడిచే క్యాసెట్స్ ప్రేమ రాయబారాలు అన్నీ ప్రేక్షకుల్ని వెనకటి రోజుల్లోకి తీసుకెళ్లిపోతాయి. దీనికి తోడు మధ్యలో దొరబాబుగా సత్య చేసే అల్లరి ప్రేక్షకులకు కావాల్సినంత వినోదం పంచుతుంది. సరిగ్గా విరామానికి ముందు ముత్యం జగ్గయ్య ఇంటిపై రైడ్‌కు వెళ్లడం.. ఆ తర్వాత అక్కడ బచ్చన్ చేసే యాక్షన్ హంగామా.. కథను రసవత్తరంగా మారుస్తాయి. అయితే ప్రథమార్ధంలో కనిపించిన హరీష్ మార్కు మ్యాజిక్ ద్వితీయార్ధంలో సన్నగిల్లింది. ప్రతినాయకుడి అక్రమార్జనను తవ్వితీసే ప్రక్రియలో హీరో బుర్రకు పదును పెట్టే సన్నివేశాలు కొన్ని అయినా ఉంటే బాగుండేది.

**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com